
# ఖానాపూర్‌కు ప్రగతి ప్రదాత

- నేడు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ
- సిద్ధమైన హెలీప్యాడ్.. ఏర్పాట్లు పూర్తి
- పర్యవేక్షించిన అభ్యర్థి జాన్సన్‌నాయక్, ఎమ్మెల్సీ విఠల్, సీనియర్ నాయకుడు రవీందర్‌రావు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

నిర్మల్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ) : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఖానా పూర్‌కు ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ రానున్నారు. పట్టణంలోని అయ్యప్ప ఆలయం సమీపంలో గల సువిశాలమైన స్థలంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొననున్నారు. అధినేత సభను విజయవంతం చేసేందుకు బీఆర్‌ఎస్ నాయకులు భారీ జన సమీకరణకు సన్నాహక సమావేశాలు నిర్వహించారు. దాదాపు 60 వేల మందికి పైగా బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కేసీఆర్‌ను కళ్లారా చూసి, ఆయన ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి రానున్నారు. కాగా సభా ప్రాంగణంలో వేదిక నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సీఎం రాక కోసం సభాస్థలి పక్కనే హెలీప్యాడ్‌ను సిద్ధం చేశారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్, ఎమ్మెల్సీ దండె విఠల్, సీనియర్ నాయ కులు పైడిపెల్లి రవీందర్‌రావు తదితరులు ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 12 గంటలకు జరిగే సీఎం సభకోసం ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. వాహనాల పార్కింగ్‌కోసం హైటెక్ సిటీ స్థలాన్ని ఎంపిక చేశారు. నిర్మల్ వైపు నుంచి ఖానాపూర్ పట్టణంలోకి వచ్చే రోడ్డును సభ ముగిసే వరకు మూసివేయనున్నారు. రాజురా, అంకెన, పోచంపెల్లి, రాయదారి, ఉట్నూర్, కడెం తదితర ప్రాంతాల నుంచి వచ్చే వారు తర్లపాడ్ రోడ్డు, దిలావర్‌పూర్, లింగాపూర్ గ్రామాల మీదుగా సభా స్థలికి చేరుకో వాల్సి ఉంటుంది. మస్కాపూర్, సుర్జాపూర్, బాదన్‌కుర్తి వైపు నుంచి వచ్చే వాహనాలను జగన్నాథ్ చౌక్ గుండా అనుమతిస్తారు. పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నారు.




## పోలింగ్ శాతం పెంచేందుకు చర్యలు

బెల్లంపల్లి, నవంబర్ 25 : ఈనెల 30న జరిగే సాధారణ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సెక్టోరియల్ అధికారి వేదాల శ్రీనివాస్ తెలిపారు. శనివారం బెల్లంపల్లిలోని 93, 94, 95, 96 పోలింగ్ బూత్‌లను ఆయన సందర్శించారు. పోలింగ్ బూత్‌లకు వచ్చే ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్


మందమర్రి : మాట్లాడుతున్న డీసీపీ రాంనాథ్ కేకన్, ఏసీపీ సదయ్య


తాండూర్ : మాట్లాడుతున్న సీఐ కే శ్రీనివాసరావు

# ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవాలి

- మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసీపీ సదయ్య
- మందమర్రిలో పోలీసుల కవాతు

మందమర్రి, నవంబర్ 25 : ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరుపుకోవాలని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య సూచించారు. శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మందమర్రిలో శనివారం కవాతు నిర్వహించారు. స్థానిక సీఐఎస్ఎఫ్ క్యాంపు కార్యాలయం వద్ద కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో ప్రారంభమైన కవాతు సింగరేణి పాఠశాల మార్కెట్, ఒకటవ జోన్ వరకు సాగింది. స్థానిక మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఏసీపీ పంతాటి సదయ్య మాట్లాడుతూ ఓటు శాతం పెంచడా నికి కవాతు చేపట్టామని పేర్కొన్నారు. శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 801 పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికలు జరుగనుండగా 3000 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి భయాందోళన చెంద కుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐలు చంద్రకుమార్, ఆంజనేయులు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కును వినియోగించుకోవాలి

తాండూర్, నవంబర్ 25 : ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని తాండూర్ సీఐ కే శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం తాండూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది మాదారం టౌన్‌షిప్‌లో కవాతు నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడారు. భయపడ కుండా ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతా వరకు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉండాలన్నారు ఎక్కడా ఏ ఘటన జరిగినా క్షణాల్లో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. తాండూర్, మాదారం ఎస్ఐలు రాజశేఖర్, అశోక్‌తో పాటు ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

నెన్నెల, నవంబర్ 25 : నెన్నెల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను జనరల్ ఎన్నికల అబ్జర్వర్ బిశ్వజిత్ దత్తా పరిశీలించారు. శనివారం ఆయన నెన్నెల, జంగాల్‌పేట, ఖర్జీ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను గుర్తించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలు ఉండాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు తాగు నీరు. నీడ ఉండాలన్నారు. బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్‌కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ఆర్ఐ గణేశ్, ఎస్ఐ శ్యాంపటేల్, బీఎల్‌వోలు ఉన్నారు.


నెన్నెల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎన్నికల అబ్జర్వర్

### మావోల ప్రాబల్య ప్రాంతాల్లో..

కాసిపేట, నవంబర్ 25 : కాసిపేట మండలంలోని మూరుమూల ప్రాంతాలైన మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లోని పోలింగ్ స్టేషన్లను పోలీస్ అబ్జర్వర్ ఇలాంగో సందర్శించారు. ఈ సందర్భంగా ధర్మారావుపేట, రొట్టెపల్లి, వెంకటాపూర్, సోనాపూర్, గట్రావ్‌పల్లి, కోమటిచేను ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. భద్రత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ మహేందర్ రెడ్డి, కాసిపేట ఎస్ఐ గంగారాం, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు


పశువుల పాకను సిద్ధం చేస్తున్న యువకులు

మందమర్రి రురల్, నవంబర్ 25 : మందమర్రిలోని పలు చర్చిల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. సీఎస్ఐ చర్చిలో రంగు, రంగుల లైటింగ్‌తో పశువుల పాకను అలంకరించి, క్రిస్మస్ క్యాండిల్ లైటింగ్ సర్వీస్ నిర్వహించారు. నవంబర్ 25వ తేదీ నుంచి డిసెంబర్ 25 వరకు నెల రోజులు ఈ క్రిస్మస్ సంబురాలు జరుగుతాయని తెలిపారు. అనంతరం చర్చి పాస్టర్ రెవ జెర్మియా దైవ సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు జననం లోక రక్షణ కోసం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలందరూ శాంతి యుత మార్గంలో ప్రయాణం సాగించాలని, సాటి మానవులను ప్రేమించాలని ప్రేమను పెంచాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

REAL ESTATE

★రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రతిరోజు ఆదాయం పొందే అవకాశం. యాదగిరిగుట్టలో లగ్జరీ సూట్ ప్లాట్స్ కేవలం 26 లక్షలకే లాంచింగ్ ఆఫర్లో కలవు. సంప్ర|| సెల్: 9381128358
NTK-316687

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677